# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

## బిసిల ఆమరణ దీక్ష ప్రభుత్వానికి కనబడడం లేదా...!?

### బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 30,ప్రభాతవార్త**

ఐదు రోజులుగా బిసిల కుల గణన చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఎక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జక్కనొ సంజయ్, హిందూ బిసి మహాసభ అధ్యక్షులు సిద్దేశ్వర్లులు నిరాహార దీక్షలు చేస్తుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించబం లేదా అని బిసి సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో రవిందర్ మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం నాయకులు దీక్షలు చేస్తుంటే దీక్షను భగ్నం చేయాలని ప్రభుత్వం చూడడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి కుల గణన చేపట్టడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ వాటా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## నీట మునిగి తండ్రి మృతి.. కోడలిని రక్షించిన మామ

**పాపన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** నీట మునిగి తండ్రి మృతి చెందగా కోడలిని మేన మామ కాపాడిన సంఘటన మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మెదక్ పట్టణంలోని అరబ్‌వీధికి చెందిన తూర్పు అనిల్ (30) ప్రభుత్వ వసతి గృహాలకు కూరగాయలు సమకూర్చుతూ జీవనం సాగిస్తున్నాడన్నాడు. గురువారం భార్య కృష్ణవేణి, కుమార్తె, మేన బావమరిది కట్లె వెంకట్‌తో కలిసి ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకుని అక్కడే రాత్రికి సేదతీరారు. శుక్రవారం ఉదయం స్నానం ఆచరించేందుకు ఘనపూర్ డ్యాంలోకి కుమార్తెతో కలిసి ఫతేనహర్ కాలువలోకి దిగగా ఇరువురు నీటి ప్రవాహంలో కొట్టుకుని పోవడంతో కుమార్తె కాలువలో కొద్ది దూరంలో ఉన్న చెట్టు పొదలవద్ద గమనించిన మేనమామ వెంకట్ తనకు ఈతరాకున్నా చెట్టుపొదల సహాయంతో రక్షించుకోగలిగాడు. అయితే మేన బావ అనిల్ కోసం గాలించినా ఆచూకి లభ్యంకాలేదు. మృతుడి భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

## ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన... భూపరిహారంపై తగు చర్యలు తీసుకుంటాం

### -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 30 ప్రభాతవార్త:** ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం భూ పరిహారం విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మీ, కలెక్టర్ కార్యాలయ భూసేకరణ సూపరింటిండెంట్ ప్రసాద్, తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ పట్టేదారు భూయజమానులతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపట్టడం వల్ల 25 ఎకరాల 10 గుంటల భూమి పోతుందని, దానికి న్యాయమైన పరిహారం ఇప్పించాలని, పట్టేదారు భూయజమానులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చైర్మన్ డీఎల్ఎస్‌సీ, జిల్లా కలెక్టర్, మెదక్ జీవో.ఎంఎస్.ఎన్‌వోలో ఉన్న షరతుల ప్రకారం సమ్మతి అవార్డుపై వారి భూములను ఇవ్వడం ద్వారా అభివృద్ధి ప్రక్రియలో పాల్గొనడానికి ముందుకు వచ్చిన పట్టాదార్లు భూయజమానులను అభినందించారు. మేడ్చల్ సిద్దిపేట జోన్, టీజీఐఐసీ, హైదరాబాద్, ఎస్ఐ కింది భూములు మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం కొనుగోలు చేయనున్నారని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపట్టడం వల్ల భూ పరిహారం విషయంలో జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. గుండ్రెడ్డిపల్లి గ్రామ పట్టాదారు భూయజమానులు సమన్వయంతో ఉండాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి రావలసిన ప్యాకేజి విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టేదారు భూయజమానులు అంజాగౌడ్, కయ్యం బుచ్చిరెడ్డి, ఇతర పట్టేదార్లు పాల్గొన్నారు.

## క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### -జిల్లా విద్యాధికారి రాధాకిషన్



పాపన్నపేటలో కబాడి ఆడుతున్న బాలికలు

**పాపన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** క్రీడల్లో క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకునేలా క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. అండర్ 14, 17 బాలికల విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా బాలికలు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పాల్గొని క్రీడాకారులకు పలు సూచలను, సలహాలు అందచేశారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు అవసరమని గుర్తు చేశారు. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. ఏకాగ్రత పెరుగుతందన్నారు. ఓటమి ద్వార పొందిన అనుభం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, నోడల్ అధికారి ప్రతాప్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నరేష్, ప్రభాకర్, రాజేందర్, మైపాల్, రేణుక, ప్రసాద్‌లు పాల్గొన్నారు. క్రీడా పోటీలకు దాతలుగా సహకరించిన నరేందర్‌గౌడ్, హైదర్, సాయినాథ్‌రావు, ఖుర్షీద్‌లను డిఈలో రాధాకిషన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మంత్రి రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నేతలు

**గుమ్మడిదల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కాంగ్రెస్ యువ నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి మండల అభివృద్ధి కార్యక్రమాలపై, పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడిదల, జిన్నారం మండలంలోని అనేక పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంపై రైతులు ఏవిధంగా నష్టపోతున్నారో వివరించారు. వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం పై మానవ మనుగడకు రాబోయే రోజుల్లో వాటిల్లే ప్రమాదం, అదేవిధంగా గుమ్మడిదల మండలానికి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల ఏర్పాటు, మినీ స్టేడియం, పేదలకు గూడు నీడ, ప్రభుత్వ స్థలాల అక్రమణలు, ఫామ్‌హౌస్‌ల పేరుతో అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్న లేఅవుట్‌లు మండలాల పరిధిలో అక్రమాల గురైన నాలాలు, చెరువులు, కుంటలు పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. అందుకుగాను మంత్రి సానుకూలంగా స్పందించి కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ, మాదారం రాజు, అమీన్‌పూర్ శేఖర్ యాదవ్, నందిగామ మాజీ సర్పంచి శివానంద్ పాల్గొన్నారు.



మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



లబ్దిదారులకు యూనిట్లు అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

స్త్రీశక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి మహిళా సంఘాల అధ్యక్షులు, అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ, వడ్డీలేని, మహిళాశక్తి రుణాలు పొందినవారికి యూనిట్లు అందించడంతోపాటు ఆర్థికంగా ఎదుగుతున్న సంఘాల మహిళల ఆనందాలు అనుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు వంటింటికే పరిమితం కావొద్దని స్వయం కృషితో ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించాలని, 2005 లో తాను మార్కెట్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మహిళా సంఘాల నుండి మొక్కజొన్న, వరి కేంద్రాలు ప్రారంభించి సంఘాలు ఎదిగేందుకు కృషి చేశానని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి ప్రజా పాలన ద్వార మహిళా సంఘాలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 48 గంటల్లోనే సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు రాష్ట్రంలో ఆర్టీసి ఉచిత ప్రయాణం ప్రారంభించామని, ఇప్పటివరకు 85 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణికులను ఆర్టీసి సిబ్బంది తరలించి 15 కోట్ల ఆదాయం తెచ్చారన్నారు. ఇది పక్కనపెడితే నియోజకవర్గ వ్యాప్తంగా రైతువేదికల ద్వారా రైతులకు వ్యవసాయ ఆధారిత పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని,ఇప్పటికే 13 రైతువేదికల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 100 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని, మండల సమాఖ్యల ద్వార యూనిట్లు నెలకొల్పటానికి ప్రోత్సాహకమందిస్తామన్నారు. ఆర్టీసికి అవసరమైన బస్సులను సైతం మహిళా సంఘాల ద్వారానే కొనుగోలు చేయాలనే చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. స్త్రీశక్తి అనే కార్యక్రమం ద్వారా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇక పాఠశాలల విషయానికి వస్తే గ్రామాల్లోకి ప్రయివేట్ స్కూల్ల బస్సులు రాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. మహిళా సంఘాలలోని మహిళలు కచ్చితంగా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు.

**యూనిఫాం స్టిచ్చింగ్ డెడ్‌లైన్‌లోపు అందించాలి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలను మహిళా సంఘాలు డెడ్‌లైన్‌లోపే అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. పాఠశాలలకు ముందే 86వేల యూనిఫాంలు కుట్టి ఇచ్చారని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వార పనులను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు రిపేర్ పనులు,టాయిలెట్స్, తాగునీరు మౌళిక సదుపాయాలు వంటివి ఇప్పటికే కల్పించడం జరిగిందని,ఇంకా ఏవైనా సూచనలు ఉంటే చేయాలన్నారు.

**మహిళలు 100 శాతం విజయవంతం చేస్తారు**

**కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి**

మహిళలకు ఎలాంటి పథకాలు ఇచ్చినా 100 శాతం విజయవంతం చేస్తారనే నమ్మకం తనకు ఉందని కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణాల రికవరీతో పాటు వారికి ఇచ్చే నిధుల ద్వారా మరింత ఎక్కువ సంపాదించాలన్నారు. అవకాశాలు అందిరికి రావని ప్రభుత్వం ద్వారా వచ్చిన అవకాశాలు ప్రతీ మహిళా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ గరీమాఅగర్వాల్, హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల గ్రామీణ అభివృద్ది అధికారులు, మెప్మ పీడిలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

### ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంటకయ్య





మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

ఎస్సీ ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంటకయ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరిల ఆధ్వర్యంలో జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీఎస్టీ కుల సంఘాల నాయకులతో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిన పోలీసు, రెవెన్యూ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలను అనవసరంగా కేసుల్లో పోలీసులు ఇరికిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పోలీసులు ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తూ న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారులు ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలను, వసతి గృహాలను తరచూ తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్య అందేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వేదింపులకు గురి చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఎస్సీ, ఎస్టీల కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలకు చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను అధికారులు విధిగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులకు మంచి విద్య, భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భూమి సమస్యలపై ఆర్‌డిఓలతో విచారణ చేయించి ఎస్సీ, ఎస్టీలకు న్యాయంజరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో సివిల్ సర్వీస్ డే కార్య క్రమాలు జరిగేట్లు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాం బాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సాం ఘీక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి, డివి ఎంఎస్ సభ్యులు, అధికారులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంతో రైతుల ఆర్థికాభివృద్ధి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పండ్ల తోటల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జిల్లా గ్రామీణాభీవృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో ఉపాధి హామి సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు. మండలంలో కనీసం 50 ఎకరాల్లో పండ్లతోటలను రైతులతో ఏర్పాటు చేయించాలన్నారు. పండ్ల తోటల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, లాభార్జన, దిగుబడి చేసిన పంటలను మార్కెట్‌కు ఎలా తరలించాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో రాజ్‌కుమార్, సీఈ యశోద, సంపత్,యాదగిరి, అమరావతి, గోపాల్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** ఒక సీసీకెమెరా ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. మండల పరిధి అంబాజీపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు యువత ముందుకు రావాలన్నారు. శాంతి భద్రతలు నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నారు. ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, అత్యవసర సమయంలో 100కి ఫోన్ చేయాలని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

### సిపి అనురాధ



సమావేశంలో మాట్లాడుతున్న సిపి డా॥అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

వినాయక చవితి, గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సీపీ డా॥అనురాధ సూచించారు. సీపీ కార్యాలయంలో శుక్రవారం పెండింగ్ కేసులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గణేష్ నిమజ్జనంచేసే చెరువు, కుంటలను సంబంధితశాఖ అధికారులతో కలిసి పరిశీలించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధశాఖల అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులతో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. గంజాయి కేసులలో ఉన్న నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలన్నారు. గంజాయి,మత్తు పదార్థాలు పేకాట, జూదం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలని..విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దన్నారు. విధినిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన శాఖపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో పోలీసు అధికారులు మధు,పురుషోత్తంరెడ్డి,రవీందర్,నర్శినివాస్, సుమన్ కుమార్, కిరణ్, రామకృష్ణ, కమలాకర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీసు యాక్టు అమలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 15వరకు సిటీ పోలీసు యాక్టు అమల్లో ఉంటుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీల, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించదలుచుకుంటే ముందస్తుగా పోలీసు అధికారులను అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని,ఒత్తిడి బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతఒక్కరూ సహకరించాలన్నారు. కమిషనరేట్‌లో డిజె సౌండ్ వినియోంగపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. పోలీసు నిషేధాజ్ఞలు ఉల్లంఘించి డిజె సౌండ్ వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తా

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం రోజున పలు అభివృద్ది కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి మార్గం మధ్యలో రోడ్డుపై ఆగిఉన్న విద్యార్థులను చూసి ఆగి ముచ్చటించారు. కళాశాలలో వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలపడంతో స్పందించిన మంత్రి కళాశాల వద్ద హాస్టల్ ఏర్పాటు కావాల్సిన సౌకర్యాలున్నాయా అని తెలుసుకున్నారు. త్వరలోనే వారి సమస్యలన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వారు చదువుకుని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు.

## వాసవీ మాతకు లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలోగల శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారికి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గోపూజ, సామూహిక వాసవి పారాయణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, సిద్ది బిక్షపతి, నగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల అనిత, తేరాల పద్మ, మహంకాళి చంద్రకళ, జగ్గయ్యగారి లత, ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, గోలి సంతోష్, అత్తెల్లి శ్రీనివాస్, రాజేశం, ఎన్‌సి.సంతోష్, సంపత్, సిద్ది నవీన్, ప్రశాంత్, ఉమేష్, మహంకాళి రమేష్, ఉప్పల కృష్ణమూర్తి, గందె రమేష్, సంతోష్, బచ్చు రవీందర్, గంగ రమేష్, కైలాస ప్రశాంత్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీసంతోషిమాత దేవాలయం



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 30,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం శ్రావణ మాసం చివరి శుక్రవారంతో భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి శుక్రవారంతో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజలో పాల్గొన్న భక్తులతో పాటు సాధారణ దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు శాశ్వత అన్నదాతల సహకారంతో అన్నదానం చేశారు. కార్య క్రమంలో ఆలయ పూర్వ పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, శ్రీ సంతోషిమాత మాతృ మండలి సభ్యులు, సేవకులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడానికి వచ్చిన భక్తులకు ఎలాటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

## మిస్‌కాల్‌తో బిజెపిలో సభ్యత్వ నమోదు

### -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేందర్

**పుల్కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి పులంగారి సురేందం మాట్లాడుతూ 8800002024కు మిస్‌కాల్ ఇచ్చి బిజెపితో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవచ్చన్నారు. సభ్యత్వ నమోదుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు శ్రీశైలం, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, అందోల్ అసెంబ్లి సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దత్తాత్రేయ, శక్తి కేంద్రం ఇంచార్జి పెంటాగౌడ్, నాయకులు నర్సింలు, సుధాకర్, మధు, లక్ష్మన్, కార్యకర్తలు పాల్గొన్నారు



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేందర్

### గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రహదారి పనులను పరిశీలన



రహదారి పనులు పరిశీలిస్తున్న చార్మినార్ జోనల్ కమీషనర్, మహేశ్వరం డిసిపి, బడంగ్‌పేట్ మేయర్

**సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
త్వరలో ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని నగర శివార్లలోని సుప్రసిద్ద బాలాపూర్ గణేషుడు నిమజ్జనార్థం బయలు దేరే ప్రాంతాల్లో జరుగుతున్న రహదారుల మరమ్మత్తు పనులను శుక్రవారం జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమీషనర్ వెంకన్న, మహేశ్వరం డివిజన్ డిసిపి సునీతారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ కమీషనర్ వాణిరెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ మేరకు బాలాపూర్ సమీపంలోని బాలాపూర్ గార్డెన్ నుండి గుర్రం చెరువు వరకు జరుగుతున్న సిసి రోడ్డు పనులను వారు పర్యవేక్షించారు.అనంతరం మేయర్ పారిజాత నాదర్‌గుల్,మీర్‌పేట్ కార్పొరేషన్ల మున్సిపల్ కమీ షనర్ రఘు,మీర్‌పేట్,బాలాపూర్, ఆదిభట్ల ఇన్స్‌పెక్టర్లు,పలువురు కార్పొరేటర్లతో కలిసి పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు.

### సాంస్కృతిక అభిమాని న్యాయమూర్తి మధుసూదన్

**చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
సామాజిక, సాంస్కృతికరంగాలలో బూర్గుల మధుసూదన్ విశేషంగా పాలుపంచుకుంటూ తన అభిమానం ఆయా రంగాల్లో చూపుతున్నారని ప్రముఖ సాంస్కృతిక సంస్థల నిర్వాహకులు ప్రశంసించారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమి అధినేత, సినీ నేపథ్య గాయకులు చంద్రతేజ ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సమర్పణలో 'ప్రియతమా..నన్ను పలుకరించు ప్రణమయా..సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, కిన్నెర సాంస్కృతిక సంస్థ అధినేత మద్దాళి రఘురామ్ హాజరై విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధుసూదన్‌ను ఘనంగా సత్కరించి అభి నందించి ప్రసంగించారు. ప్రత్యేక అతిథిగా ఆరాధన కల్చరల్ అసొసియేషన్ అధ్యక్షుడు లోకం కృష్ణయ్య, యువకళావాహిణి అధినేత లంక లక్ష్మినారాయణ, కనకదుర్గ నృత్యవిభావరి డైరెక్టర్ నిర్మల ప్రభాకర్, నిర్వాహక సంస్థ కార్యదర్శి సునీలా రాణి తద తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రతేజ స్వరసారధ్యంలో మధురమంజుల గాత్ర శ్రీదేవి, గాయనీగా యకులకు శ్రీదేవి, రమాప్రభ, రాధారాణి, నర్మద, మధురవాణి బృందం అద్భుతంగా గానం చేశారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**-డిసి రవి కుమార్**



**అత్తాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త :** ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల చేపడితే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ హెచ్చరించారు.శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని ఆప్కో కాలనీ 156/1 సర్వేనెంబర్‌లో జిహెచ్ఎంసికి కేటాయించిన స్థలంలో చట్టవిరుద్ధం నిర్మాణాలు చేపడుతున్నారని తెలుసుకున్న అధికారులు కూల్చివేతలు చేప ట్టారు.ఈ సందర్భంది డిసి మాట్లాడుతూ....ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠినమైన చర్యలు తీసు కోవడంతో పాటు క్రిమినల్ కేసు బుక్ చేస్తామని హెచ్చరించారు.

## ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**-నేతాజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఫ్రైడే డ్రైడే**



**అత్తాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త :** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటనే రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటా రని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ నేతాజీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పాఠశాల చెత్తచెదారం నిల్వ ఉంచిన నీరును జిహెచ్ఎంసి సిబ్బంది తొలి గించారు.తడి ,పొడి చెత్త విడి విడిగా వేయడానికి డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు.అనంతరం దోమల నివారణకు శుభ్రత పట్టిం చాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్,ప్రాథమిక పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ,జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ సురేష్,శానిటేషన్ శ్రీశైలం,వినోద్ ,తేజ,తదితరులు,పాల్గొన్నారు.

### రాగరాగిణి సోదరీమణులు సాంస్కృతికరంగ ప్రత్యేకతలు

**చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** రాగరాగిణి సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు రమణకుమారి, సుబ్బలక్ష్మి సోదరీమ ణులు సాంస్కృతికరంగలో ప్రత్యేక గుర్తింపు కలవారని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ప్రశంసిం చారు. వారు ఉత్తమ నాణ్యమైన కార్యక్రమాలు సమర్థతతో నిర్వ హిస్తారని తెలిపారు. శుక్రవారం రాగరాగిణి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సినీ గీత కదంబం' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ కుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథి గా డాక్టర్ వంశీ రామరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా సినీగీత కదంబం ఎం.వి.రమణకుమారి స్వరసారథ్యం లో గాయనీగాయకులు ఎంఆర్.శశిరేఖ, మల్లాది ఉష, ఎంవి. సుబ్రహ్మణ్యం, జి.దినకర్‌రావు, పి.కమలాకర్‌రావు, సుబ్బిరెడ్డి, ప్రభుకుమార్, రామ్మూర్తి తదితరులు ఘంటసాల, సుశీల,జానకీ చిత్రాలలోని పాటలను అద్భుతంగాపాడారు. నాటి సుశీలపాట లు రమణకుమారి హృద్యంగా పాడగలరని అభినందించారు.

### విద్యార్థినికి నివాళులర్పించిన డిప్యూటీ మేయర్

**తార్నాక, ఆగస్టు 30 ప్రభాతవార్త:** హబ్సిగూడ రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన విద్యార్థిని కామేశ్వరికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.తార్నాకలోని వారి నివాసానికి వెళ్లిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి విద్యార్థి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరమార్శించి ప్రగాడసానుభూతి తెలిపారు. పాప కుటుంబ సభ్యులకు భగవం తుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు వారు చెప్పారు. నాయకులు కృష్ణగౌడ్, అర్జున్ తధితరులు పాల్గొన్నారు.

### అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వ నమోదు చేయించాలి

**మెట్టుగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మెట్టుగూడ డివిజన్ లో శుక్రవారం బిజెపి కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు పాటు పడతాం

**- నూతన కమిటీ చైర్మన్ పిసరి వినయ్‌రెడ్డి**

**నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
సనాతన ధర్మ పరిరక్షణకు అహర్నిశలు పాటు పడతా మని శ్రీ తుల్జా భవాని రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ చైర్మన్ పిసరి వినయ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికైన నూతన కమిటీ చైర్మన్ వినయ్‌రెడ్డి, వైస్ చైర్మన్ బనావత్ రాములు నాయక్, కార్యదర్శి కందాడ బాబూరావ్, సహాయ కార్యదర్శి రాజేందర్, కోశాధికారి రామ్‌రెడ్డిలు దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి పాత కమిటీ ప్రతినిధులంతా శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా వినయ్‌రెడ్డి మాట్లాడుతూ లోకంలోని సకల ప్రాణుల మేలును కోరేది సనాతన ధర్మం ఒక్కటేనని తెలిపారు. ఋషులు, మహర్షులు వందల ఏళ్ల పాటు తప స్సులు చేసి మనకు సంస్కృతి, సాంప్రదాయం, ఆచారం లు, పర్వదినాలను వేదాలని తెలిపారని, వేల ఏళ్ల నుంచి మనం చేస్తూ వస్తున్న ప్రతి పర్వదినం వెనుకాల ఆరోగ్య రహస్యం, ప్రకృతి పరిరక్షణ వంటి అతరార్థాలు దాగి ఉన్నా యన్నారు. చెట్టు,పుట్ట, రాయి, రప్ప ఇలా అన్నింటిని మొ క్కడం వెనుక ప్రకృతిని ఆరాధించాలని, ప్రకృతిని ధ్వంసం చేయకూడదనే సంకేతం ఉందన్నారు. ఈ సృష్టిలోని 84.లక్షల జీవరాశులలో ఒక్క మనిషి తప్ప, ఇతర అన్ని రకాల ప్రాణులు ప్రకృతి సిద్ధంగా జీవనం సాగిస్తున్నాయని వివరించారు. ప్రకృతిని కాపాడుకుంటే మనం పది కాలాల పాటు మనుగడ సాగిస్తామని, ప్రకృతిని విధ్వంసం చేస్తే ప్రకోపానికి, అతివృష్టి, అనావృష్టి, వరదలు, కరువులు, భూతాపం, నీటి కరువు వంటివి చవి చూస్తామని స్పష్టం చేశారు. మనమంతా సనాతన ధర్మంను ఆచరిస్తూ, మన బిడ్డల చేత ఆచరింప చేయాలని, మన ధర్మంను పాటి స్తూనే పరమత సహనంను కలిగి ఉండాలని పిలుపునిచ్చా రు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి అందరి కలుపుకొని ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాత, కొత్త కమిటీల ప్రతినిధులు, భక్తజనులు పాల్గొన్నారు.



తుల్జా భవాని రేణుక ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

## నోటీసుల గురించి ప్రభుత్వంతో మాట్లాడతా

**-మేయర్ గద్వాల విజయలక్ష్మి**



ఓల్డ్‌బోయిన్‌పల్లి హరిజన బస్తీ వాసులతో మాట్లాడుతున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి.

**బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త :**
ఓల్డ్ బోయిన్ పల్లి హరిజన బస్తీ వాసుల నోటీసుల గురిం చి ప్రభుత్వంతో మాట్లాడుతానని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి స్థానికులకు హామీ ఇచ్చారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జనం,ఏర్పాట్ల పరిశీలన కోసం మేయర్ విజయలక్ష్మి శుక్రవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిన్ చెరువును అధికారులతో కల్సి సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయ లక్ష్మిని కల్సిన స్థానికులు అధికారులు తమకు నోటీసులు ఇచ్చారని,తమకు న్యాయం చేయాలంటూ మేయర్‌కి మొరపెట్టుకున్నారు.నగర మేయర్ గా ప్రజల ఇబ్బందులు తనకు తెల్సని,మీ సమస్యను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసికెళతానని వారికి హామీ ఇచ్చారు.అనంతరం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హరిజన బస్తీ వాసులకు తాను తన వంతుగా అండగా ఉంటానని చెప్పా రు.పేదల ఇళ్ల రక్షణ కోసం అవసరమైతే హైడ్రాతో పోరా టం చేస్తానని వారికి తెలియజేసారు.అవసరమైతే రాత్రి కూడా బస్తీలోనే నిద్రిస్తానని,ప్రజలు ఎవరూ ఆందోళణ చెం దవద్దంటూ వారికి సూచించారు.

### గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ శుక్రవారం డివిజన్‌లోని టిఆర్‌టి, జవహర్‌నగర్ పరిసర ప్రాంతాలలో సీవరేజ్ సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.విన యకుమార్, వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్‌లతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహిం చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జవహర్‌నగర్, టిఆర్టీ బస్తీ దవాఖానా పరిసరప్రాంతాలలో పర్యటించి డ్రైనే జ్ ఓవర్‌ఫ్లో, దుర్వాస, దోమల వృద్ధి వద్ద అనారోగ్యాలకు ప్రజలకు గురవుతున్నారని ఫిర్యాదు చేశారు. రోడ్లపై మాన్ హోళ్ళలో మురికినీరు ఎక్కడ స్థంభించిపోకుండా, అందు లోని మట్టిని తొలగించాలని అధికారులకు సూచించారు. డివిజన్ వ్యాప్తంగా సీవరేజ్ ఓవర్‌ఫ్లోఉన్నప్రాంతాలలో అధి కారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, రోడ్లు, బస్తీలు, కాలనీలలో, డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో పోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నా సాయిచంద్, సీనియర్ బిజెపినేతలు శ్రీకాంత్, సురేశ్, నవీ న్‌కుమార్, దోనేటి సత్యం, సాయికుమార్, ఆనంద్‌రావు, శివకుమార్, స్థానికులు కృష్ణ,ప్రకాశ్,మనోజ్, సీవరేజ్ సూ పర్‌వైజర్లు, సిబ్బంది శంకర్, మల్లేష్, జగన్ పాల్గొన్నారు.

### హెచ్ఐవి బాధిత పిల్లలకు న్యూట్రిషన్ ఆహారం అందజేత

**-భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్**

**హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త:**
ఉమెన్స్ కమ్యూనిటీ నిర్వహిస్తున్న చేయూత (డబ్ల్యుసిబి ఓ)ఆర్గనైజేషన్ సంరక్షణలో ఉన్న 65మంది హెచ్ఐవి సోకిన పిల్లలకు భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఒక నెలకు సరిపడే లక్షల 50వేల రూపాయ ల న్యూట్రిషియన్ ఫుడ్ అందజేశారు. ఈమేరకు శుక్రవారం ఖైరతాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో భారత్ కిసాన్ ఫౌండే షన్ చైర్మన్ కుమారస్వామి మాట్లాడుతూ ఐదు సంవత్స రాల నుంచి ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తామని అన్నా రు. హెచ్ఐవి భారిన పడిన పిల్లలకు నాణ్యమైన పోషక విలువలతో కూడిన న్యూట్రిసియన్ ఆహారం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తం గా పలు అనాథ ఆశ్రమాలు , వృద్ధాశ్రమాలలో తమ ఫౌం డేషన్ ద్వారా చేయూతనందిస్తున్నామన్నారు. అలాగే ఈమ ధ్య ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం కు చెందిన వయోవృద్ధులు, పిల్లల ఆశ్రమానికి పండ్లు, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశామని అలాగే వారి రేకుల షెడ్డు నిర్మాణానికి 50వేలు సహకారం అందించామ న్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన చెన్నూరు దగ్గర అర్జున గుట్ట గ్రామంలో తమవంతు సహాయంగా గ్రామ స్తులకు టార్పలిన్ కవర్లు అందించామన్నారు. ప్రభుత్వ పా ఠశాలల్లోని విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యను అందించే ఆలోచన ఉందని అన్ని జిల్లాల్లో గ్రామీణప్రాంతాలపై ఎన్జీవో సంస్థలతోపాటు కలిసి పనిచేసి అభివృద్ధి చేస్తామ న్నారు. ఈకార్యక్రమంలో చైరనమన్ భరత్, కమ్మర చంద్ర మౌళి, ఛీఫ్ అడ్వైజర్లు కాసాల నరసింహారాజు, కప్పి యా దగిరి, సభ్యులు కమ్మర సౌమ్య, దివ్య, చేయూత డైరెక్టర్ లక్ష్మీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 21నుంచి మిస్టర్ అండ్ మిసెస్ హైదరాబాద్ పోటీలు



ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

**హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త:**
మార్ఫ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21నుంచి నగరంలో మిస్టర్ అండ్ మిసెస్ హైదరాబాద్ పోటీలు నిర్వ హిస్తున్నట్లు ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దినేశ్ తెలి పారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సంప్రదాయ చేనేత వృత్తిదారులను ప్రోత్స హించేందుకు ఈపోటీలనుకు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు, యువతులందరూ భారతీయ సంస్కృతికి ,సంప్రదాయబద్ధమైన వస్త్రాలను ధరించి ర్యాం ప్ వాక్‌లో పాల్గొంటారని తెలిపారు. మిస్, మిసెస్ హైద రాబాద్ ,జూనియర్ మిస్, మిస్టర్ అండ్ మిసెస్ ,గార్జియన్ మామ్‌టుబేబి (6నుంచి 8నెలల గర్భవతులు )విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామన్నాని ,తెలంగాణ ఏపీ,కర్నాటక ,తమిళనాడు ,కేరళా రాష్ట్రాల నుంచి 1500మంది పాల్గొం టారన్నారు. 21నుంచి ఐదురోజులుపాటు ఆడిషన్స్ జరు గుతాయని ,ఎంపికైన వారికి ఫైనల్ పోటీలు ఉంటాయ న్నారు. ఈపోటీల్లో 10నుంచి 50ఏళ్ల వయస్సులోపు ఉన్నవారు పాల్గొనవచ్చునని తెలిపారు.ఈసందర్భంగా తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌తో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో మల్యాద్రి, ఫౌండేషన్ కన్వీనర్ అమల, ఆర్గనైజర్ జి.స్వప్న, పిట్‌నెస్ ట్రైనర్ అనుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**-బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు**



బేగంపేట ఎయిర్‌టెల్ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు

**బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త**
హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని,పీలియన్ రైడర్ కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బేగంపేట ట్రాఫి క్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. శుక్రవారం బేగంపేట ఎయిర్‌టెల్ ఉద్యోగులకు రోడ్డు ప్రమా దాలు మరియూ నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డి,ట్రాఫిక్ అడిషినల్ సీపీ విశ్వప్రసాద్ ల ఆదేశాల మేరకు స్ప్లెండెడ్ టవర్స్‌లో ఎయిర్ టెల్ ఉద్యోగులకు అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఏసీపీ జి.శంకరరాజు మాట్లా డుతూ రెండు రోజుల క్రితం బేగంపేట ఫ్లై ఓవర్ మీద హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న పీలియన్ రైడర్ మర ణించిన సంఘటన మర్చిపోకముందే,తార్నాకలో మరో వ్యక్తి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ మరణించిన విషయాన్ని గుర్తు చేసారు.అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఏసీపీ పిలుపు నిచ్చారు.హెల్మెట్ వస్తువు కాదని,మన ప్రా ణాలు కాపాడే ఆయుధమని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,రాంగ్‌రూట్ డ్రైవింగ్,మొబైల్ రైడింగ్,ట్రిబుల్ రైడింగ్ చేయరాదని ఏసీపీ వారికి తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో 100మంది ఉద్యోగులు ఎయిర్ టెల్ ఎంపీ గోపాల్ మిట్టల్,ఉద్యోగులు శివంభార్గవ ,వాగీశ, గీత,సంతోష్‌కుమార్,అబ్దుల్ మాజీద్,పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**నాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో శ్రీకృష్ణభగవానుడి ఊరేగింపు కార్యాక్రమంలో కన్నుకల పండువగా నిర్వహించారు. ఈ నెల 26 కృష్ణాష్టమి రోజు నుంచి నరసింహనగర్ కమ్యూని టీ హాల్లో కృష్ణుడిని ఏర్పాటు చేసి నిత్యం ప్రత్యేక పూజల తో పాటు భగవద్గీత శ్లోక పారాయణం చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం పురవీదుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ ప్రభుదాస్, రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొని పల్లకి మో శారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాస మితి ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ కమిటీ అధ్యక్షుడు ఎంపీ. నరసింహ్మారావు, రమాదేవి, భూలక్ష్మి, దీపారాణి, దేవిశ్రీ, నవనీత, శోభారాణి, అనురాధ, దివ్యశ్రీ, ప్రణతి, ప్రమిద, రాజేశ్వరి, కృష్ణవేణి, లక్ష్మి, ఊర్మిళ, హారిక, స్వ ప్న, సరిత, మాధవాచార్యులు, శ్రీరాములు, విజయ్‌కు మా ర్, మురలి, నరసింహ్మ, గిరి,కుమార్, శ్రీనివాస్, ప్రణయ్, వర్ధన్, కురుమూర్తి, కృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

## తెలుగుభాషా సంస్కృతి సంప్రదాయాల్ని భావితరాలకు అందించాలి



గ్రంథాలను ఆవిష్కరిస్తున్న రమణాచారి, ఓలేటి, విజయకుమార్, వసుంధర తదితర అతిథులు

**నాంపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** తెలుగుభాషా దినోత్సవా న్ని పురస్కరించుకొని రెండు పద్యకావ్యాలను ఆవిష్కరించు కోవడం ఎంతో ద్విగుణీకృత శోభను చేకూర్చిందన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి తెలుగుభాషా, సంస్కృతులు, సంప్రదాయా ల్ని భావితరాలకు అందించాల్సిన అవసరం, బాధ్యత నేటిత రంపై ఉందన్నారు. శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయం లో నవ్యసాహితీ సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన సాహిత్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి. రమణాచారి ప్రముఖ సాహితీవేత్త డా. మాచిరాజు బ్రహ్మానంద రావు రచించిన వింటూ ఉంటే చెపుతూ ఉంటా పద్యమౌక్తి కాలు 5వ భాగం, ప్రముఖ సాహితీవేత్త డా. ఆచార్య ఫణీంద్ర రచించిన శ్రీసీతారామ కథోత్సాహ తారావళి పద్యకృతిలను సభాధ్యక్షుడు డా. ఓలేటి పార్వతీశం, విశిష్ట అతిథులు జి.వ సుంధర, తాళ్ళపల్లి మురళీధర్‌గౌడ్, డా. సంగనభట్ల నరస య్య, సంస్థ ఉపాధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మిమానస తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. కొన్ని నీతులు, సూక్తులు, లోకంపోకలతో పాటు మహితోక్తులను అందించిన వింటూ ఉంటే చెపుతూ ఉంటా పద్యకావ్యాన్ని తెలుగువారంతా తప్పక చదివితీరాల న్నారు. అలాగే సంపూర్ణ రామాయణాన్ని 27 పద్యాలలో పం డిత పామర జనరంజకంగా అందించిన డా. ఆచార్య ఫణీంద్ర అద్భుత పాండిత్యాన్ని ప్రశంసించారు. అనంతరం డా. సంగనభట్ల నరసయ్య వింటూ ఉంటే చెపుతూ ఉంటా గ్రంథా న్ని; మరుమాముల దత్తాత్రేయశర్మ శ్రీ సీతారామ కథోత్సాహ తారావళి పద్యకృతిని పరిచయంచేసి గ్రంథాల విశేషాలను సవివరపరిచారు. చివరిగా సంస్థ పక్షాన డా. కె.వి.రమణాచారి చేతులమీదుగా గ్రంథ రచయితలను ఘనంగా సత్కరించారు.

## విఎన్ఆర్ విజెఐఈటిలో కొత్త విద్యార్థుల ఇన్‌డక్షన్ కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్‌బాబు

**నిజాంపేట్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త**
విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 30వ బ్యాచ్ విద్యార్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానజ్యోతి సంస్థ, కళాశాల విద్యార్థులు పరస్పరం సహకరించుకుంటే తమతమ కలలను సాధించటం సాధ్యమని అన్నారు. ఈ వయసులో పెంపొందే స్నేహాలే కేవలం వినోదానికి కాక కలిసికట్టుగా పనిచేసి ఎన్నో విజయాలు సాధించటానికి ఉపయోగపడతాయని గుర్తు చేశారు. విజ్ఞానజ్యోతి ప్రధాన కార్యదర్శి జె.ఎస్.రావు మాట్లా డుతూ విజ్ఞానజ్యోతి ఈ సంవత్సరం మొదలుపెట్టిన జూనియర్ కళాశాల వలన భవిష్యత్తులో విద్యార్థులు ఎల్‌కెజి నుంచి పిహెచ్‌డి దాకా విజ్ఞానజ్యోతి సంస్థ విద్యాసంస్థల్లోనే చదివే అవకాశముందన్నారు. త్వరలో విఎన్ఆర్ విజెఐఈటి విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందనుందని, అందుకు తగిన వనరులు సిద్ధమవుతున్నాయని వివరించారు. సంస్థ ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తమ పెద్దల విద్యను విలువైన ఆస్తిగా సమాజానికి అందించాలనే తపనతో విజ్ఞానజ్యోతి సంస్థను స్థాపించగా ఆ మార్గంలోనే తామంతా నేటికి ప్రయాణిస్తున్నామని గుర్తుచేశారు. విఎన్ఆర్ విజెఐఈటి సంచాలకులు డా.చెన్నకేశవరావు 30వ బ్యాచ్ విద్యార్థులను తమ కళాశాలకు స్వాగతిస్తూ ప్రభావవంతమైన విద్యను అందిం చే విధంగా విఎన్ఆర్ విజెఐఈటి కాలానుగుణంగా అభివృద్ధి చెందుతుండటం వల్లనే తమ కళాశాల పేరెన్నికగలిగి ఉందని స్పష్టం చేశారు. అంకుర సంస్థల స్థాపనకు విద్యార్థులకు రూ. 5లక్షల దాకా పెట్టుబడిని అందిస్తున్నామని, విదేశీ విశ్వవిద్యా లయాలతో కూడా ఒప్పందాలను చేసుకుంటున్నామని వివరిం చారు. డీన్ అకడెమిక్స్ డా.కె.అనురాధ మాట్లాడుతూ విద్యా సంస్థ నిబంధనలు వివరిస్తూ కళాశాలలోని అధ్యాపకులు ప్రత్యక్షానుభవంతో నేర్చుకునే విద్యకి పెద్దపీట వేస్తారని, తద్వారా తగిన మార్గదర్శకులై విద్యార్థులను మెరుగైన పౌరు లుగా మలచగలరని తెలిపారు. అనంతరం ప్రస్తుత విద్యార్థు లు 30వ బ్యాచ్ విద్యార్థులను సాదరంగా స్వాగతించారు.

## కాంగ్రెస్ హయాంలోనే చెరువుల ఆక్రమణలు : ఎమ్మెల్యే మాదవరం



పద్మావతి నగర్‌లో హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, ఆగష్టు 30, ప్రభాతవార్త :**
హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కారు డ్రామాలు ఆడుతుందని గతంలోను కాంగ్రెస్ హయాంలోనే చెరువులు ఆక్రమణకు గుర య్యాయని నియోజకవర్గం ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు మండిపడ్డారు.గత 30, 40 సంవత్సరాలుగా పద్మావతి నగర్‌లో, రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసాలు ఏర్పరుచుకున్న పేదల నివాసాలకు నోటీసులు ఇచ్చి కూల్చాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు పద్మావతి నగర్, మైసమ్మ చెరువు ప్రాంతంలోని సబ్దార్‌నగర్ రాజీవ్‌గాంధీనగర్‌లను స్థానిక కార్పో రేటర్ సబీహాగౌసుద్దీన్‌లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భం గా ఎమ్మెల్యేకు స్థానిక ప్రాంతాలలో నివాసాలు ఏర్పరుచుకున్న నివాసితులు నోటీసులను చూపిస్తూ వారి ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా ఈప్రాంతంలో ప్రజలు నివాసా లు ఏర్పాటుచేసుకుని జీవనం గడుపుతున్న పేద ప్రజల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. పద్మావతి నగర్ దాదాపు 89 మందికి నోటీసులు ఇచ్చారని అవికూడా ఈనెల 23వ తేదిన తయారు చేసి 29వ తేదిన ఇళ్ళవద్దకు వచ్చి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. హైడ్రా అధికారులు, బడాబాబులు చెరువులు కుంటలు కబ్జాలు చేసి భవంతులు నిర్మించుకుంటే వాటిని కూలగొట్టడం మరిచిపోయి పేదవారు నివసించే ప్రాం తాలలో కూల్చి వేతలు చేపట్టడం సరికాదన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయయకులు హైడ్రా అధికారులతో ఫోటోలు దిగి స్థానికంగా బిల్డింగుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తు న్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను నిరుపేదలు నివసించే ప్రాంతాలలో హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయ భ్రాంతులకు గురిచేయడం సరియైనది కాదని ఇలాంటి చర్య లకు పాల్పడితే పేద ప్రజలు తిరగబడతారని ఎమ్మెల్యే ఆగ్ర హం వ్యక్తం చేశారు.

## సమాజహితం కోసం పనిచేసిన వ్యక్తి హనుమంతరావు



సమావేశంలో మాట్లాడుతున్న కెవిపి రాంచందర్‌రావు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త:**
సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి హను మంతరావు అని శత జయంతి వేడుకల్లో వక్తలు కొనియా డారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వయోధిక పాత్రికేయ సం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం హనుమంతరావు శతజయంతి వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ రాజ్యసభ కెవిపి రాంచందర్‌రావు, సీనియర్ పాత్రికేయులు పరకాల ప్రభాకర్, వేణుగోపాల్ పాల్గొని మాట్లాడారు. పత్రికారంగంలో స్వర్ణయుగం వెలుగొం దడానికి హనుమంతరావులాంటివారు కారణమని అన్నారు. ప్రజల పక్షాన అద్భుతమైన కథనాలు రాస్తూ పాలకులను ఆలోచించేలా చేసిన వ్యక్తి అన్నారు. ఆర్థిక విశ్లేషణలతో కూడి న కథనాలు ఆయననుంచే తెలుగు పత్రికారంగంలో ప్రారం భం అయ్యాయంటే అతిశయోక్తి కాదన్నారు. ప్రభుత్వాలు ప్రతి ఏడాది ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశాలను సాధారణ పాత్రికే యుడులా కాకుండా లోతుల్లోకి వెళ్లి విశ్లేషించి కథనాలు రాసే వారన్నారు. బడ్జెట్‌లో ప్రభుత్వం ఏశాఖకు ఎంత నిధులు కేటాయించింది. ఏడాది చివరినాటికి ఎంత ఖర్చు చేసింది అనే గణాంకాలను సంపూర్ణంగా విశ్లేషించి కథనాలు రాయడంలో ఆయనకు ఆయనేదిట్ట అన్నారు. ప్రస్తుతం పాత్రికేయ వృత్తి లో కొనసాగుతున్న ఎంతోమందికి హనుమంతరావు ఆదర్శప్రా యుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో వయోధిక పాత్రికే య సంఘం నాయకులు ఉడయవర్లు, హన్మతరావు, సతీమ ణి సరళాదేవి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రి,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలుకు గట్టి బందోబస్తు : డిసిపి



సమావేశంలో దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా మాట్లాడుతున్న దృశ్యం

**చార్మినార్,ఆగష్టు 30 ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలు సందర్భంగా పాతనగరంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా అన్నారు.పాతబస్తీ మీర్‌చౌక్‌లోని షంజేరా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సౌత్‌జోన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకుని తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని తెలిపారు.వచ్చే నెలలో జరగనున్న గణేష్ నవరాత్రి,మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలను పుర స్కరించుకుని పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నామని ఆమె తెలియజేశారు.శాంతి సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉత్సవాలు ప్రశాంతమైన వాతారణంలో కొనసాగటానికి తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్,చార్మినార్ ఎసిపి పి.చంద్రశేఖర్,మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వర రావు,సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటిల అన్ని జోన్ల ప్రతినిధులు శ్రీ కృష్ణ శర్మ,ముజాఫర్ హుస్సేనీ,ఖాజా అబ్దుల్ మొయిజ్,సీతారామ రాజు ,ముత్యం యాదవ్,శ్యాంరావు ముదిరాజ్,అన్సారీ రెహ్మాన్,చార్మినార్ సిఐ కె.చంద్రశేఖర్,మీర్‌చౌక్ సిఐ సురేందర్‌తో పాటు పలువురుపాల్గొన్నారు.

### నిమ్స్‌లో మూవ్‌మెంట్ డిజాస్టర్ క్లినిక్ ప్రారంభం

**పంజగుట్ట, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
నిజాం ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి లో ప్రతిష్టాత్మక మూవ్‌మెంట్ డిజాస్టర్ క్లినిక్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరక్టర్ నగరి బీరప్ప ముఖ్య అతిధిగా పాల్గొని క్లినిక్‌ను ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిమ్స్ న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈ క్లినిక్ పని చేస్తుందని తెలిపారు. వివిధ కదలిక రుగ్యతలతో పోరాడుతున్న వ్యక్తుల కోసం రోగి సంరక్షణను క్రమబద్ధీకరించడానికి ఈ ప్రత్యేక క్లినిక్ పార్కిన్‌సన్ వ్యాధి అవసరమైన వణుకు వంటి పరిస్థితులకు సమగ్ర సంరక్షణను అందించడానికి ఏర్పాటు చేయబడిందని ఆయన వివరించారు, డిస్టోనియా,సెరిబ్రల్ పాల్సీ ఇతర కదలిక సంబంధి త రుగ్మతలు ఈ క్లినిక్ అధునాతన సంరక్షణ కోసం ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉందన్నారు. వివరణాత్మక కదలిక విశ్లేషణ కోసం గైట్‌ల్యాబ్, బోటులినమ్, టాక్సిన్ థెరఫీ రూమ్, డీన్ బ్రెయిన్ స్టిములేషన్, ప్రోగ్రామింగ్, ప్లానింగ్ స్పేస్ కోసం ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. న్యూరా లజీ సేవలకు హాజరయ్యే రోగులలో కదలిక రుగ్మత లు గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్నాయని ఆయ న తెలిపారు.మూవ్‌మెంట్ డిజాసస్టర్ క్లినిక్ రోగుల కు హెచ్‌వోడి డాక్టర్ టి.సూర్యప్రభ మార్గదర్శకత్వం లో న్యూరాలజిస్టులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శిరీ ష,డాకటర్ పద్మజలతో కూడా ప్రత్యేక బృందం రోగు లకు సేవలందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బాలికల హాస్టల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న ఎంపిడిఓ యాదగిరి

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : ఎంపిడివో

**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని జగదేవ్‌పూర్ ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంట సామాగ్రిని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అదేవిధంగా హాస్టల్‌లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సౌచాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, ఎంపిఓ ఖాజామొహినొద్దీన్, జగదేవ్‌పూర్ పిహెచ్‌సి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షత చూపితే చర్యలు తప్పవు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐ ఎండి.షాహెద్

**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** గ్రామాల్లో ఎవరైనా కుల వివక్షత చూపినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జగదేవ్‌పూర్ ఆర్ఐ ఎండి.షాహెద్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని నిర్మల్ నగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ సమాజంలో మనుషులందరూ సమానమేనని, కుల వివక్షత పాటించకుండా కలిసి మెలసి కుల రహిత సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల గురించి వివరించారు. కుల వివక్షత చూపినట్లయితే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో ప్రజలందరూ కూడా కుల బేధాలు లేకుండా సోదరభావంతో కలిసిమెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుభాష్, పంచాయతీ కార్యదర్శి మమత, అంగన్వాడీ టీచర్ అనిత, ఆశా వర్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న బిజేపి నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రతీ కార్యకర్త పని చేయాలని ఆపార్టీ అక్కన్నపేట అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు బూతుకు 200లు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. పార్టీలో ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేసేఉందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. వచ్చే సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిపి ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా తమ సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు సంపత్, రవికుమార్, సాగర్‌రెడ్డి, రవీందర్‌నాయక్, రాకేష్‌రెడ్డి, సుమణ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లికి వెండి హారాన్ని సమర్పించిన మాజీ ఎమ్మెల్యే


మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన హుస్నాబాద్‌లోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ షమిత శుక్రవారం కుమారుడు ఇంద్రనీల్‌తో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు గతంలో మొక్కుకున్న మొక్కుగా రూ లక్షా యాబై వేల విలువ చేసే వెండిహారాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి దయతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సకాలంలో వర్షాలు కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## బొంతపల్లి పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**గుమ్మడిదల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాలను పనర్మించడానికి శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామం అభివృద్ధి చెందుతున్న సమయంలో ఆలయాలు అభివృద్ధి చెందాలని అమనమవారి కృప కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలనే ఉద్దేశంతోనో బొంతపల్లి గ్రామంలో నూతనంగా బొంతపల్లి దేవాలయాల కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో నేడు శిథిలావస్థకు చేరుకున్న పురాతన మైన ఆలయాలను నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి యుజవన, కుల సంఘాలతో పాటు గ్రామ పుర ప్రముఖులు, పెద్దలు నూతన కమిటీ సభ్యులు, మండల స్థాయి నాయ కులు హాజరయ్యారు. వేద పండితులచే హోమం చేసి ఈ కార్యక్రమాన్ని జరిపించడం జరిగిందని అమ్మవారి కృప కటాక్షాలతో వీలైనంత తొందరగా నూతన ఆలయాలను నిర్మిస్తామని కమిటీ అధ్యక్షులు శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మల్లేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

# కోనోకార్పస్ మొక్కలు యమ డేంజర్

### మున్సిపల్ అధికారులు తక్షణమే తొలగించాలి

**గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న మొక్క పేరు కోనోకార్పస్,ఇది చూడడానికి అందంగా కనిపిస్తున్నా వీటివల్ల పలు సమస్యలు తలెత్తుతున్నట్లు పరిశోధనలో తేలింది. తీరప్రాంతాలలో పెరగడం వల్ల దీని వేరు వ్యవస్థ లోతుగా చొచ్చుకుపోతుంది. వీటిని అధికసంఖ్యలో నాటినప్పుడు ఆయా ప్రాంతాల్లోని త్రాగునీటి పైపులు, భూగర్భంలో ఉన్న డ్రైనేజీ పైపులు ఇతరత్రా ప్రవాహ వ్యవస్థలోకి వేర్లు చొచ్చుకెళ్లి వాటిని ధ్వంసంచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ కోనోకార్పస్ మొక్కలపై పక్షులు, ఇతర క్రిమికీటకాలు వాలవు. అలాంటి విషపు మొక్కలు ప్రజల మధ్య ఉండడం వల్ల వాటి నుంచి వచ్చే దుర్గంధంతో రోగాలభారిన పడుతున్నారు. ఈ మొక్కలను ఒకేచోట అధికంగా నాటడం వల్ల ఆయా ప్రాంతాలలోని ప్రజలకు అస్తమా, ఉబ్బసం రోగాలభారిన పడుతున్నట్లు, స్థానికంగా ఉన్నవారు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మొక్కలను తీసివేయడంలేదు. కోనోకార్పస్ వల్ల పర్యావరణంపై దుష్ప్రభావం చూపించినా వాటిని తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యమే. ఈ మొక్కలు తొందరగా పెరుగుతాయనే ఉద్దేశంతో గత ప్రభుత్వం కోనోకార్పస్ మొక్కలను రాజీవ్‌రహదారికి ఇరువైపులా, పట్టణంలో రోడ్డు డివైడర్‌లపై పెంచుతున్నారు. ఈ మొక్కలను తొలగించాలని సోషల్ మీడియాలో పలు పోస్టులు పెట్టినా అధికారులు స్పందించడంలేదు. వీటివల్ల లాభంకన్నా నష్టాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలకు నష్టం కలిగించకుండా చూసే బాధ్యత అధికారులదే. ప్రజ్ఞాపూర్ రాజీవ్‌రహదారిపై, పిడిచెడ్ రోడ్డులో డివైడర్లతో పాటు పట్టణంలోని పలు వీధుల్లో ఈ మొక్కలు విరివిగా పెరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మొక్కలను తొలగించాలని ఇటీవల అక్కడి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం సైతం రాష్ట్రంలోని పట్టణాలలో నాటిన కోనోకార్పస్ మొక్కలను తీసివేసే కార్యక్రమం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.


పిడిచెడ్ రోడ్డులో డివైడర్‌పై ఉన్న కోనోకార్పరస్ మొక్కలు


మాట్లాడుతున్న ఎల్లు రాంరెడ్డి

## బిజెపి పటిష్టతకు సభ్యత్వ నమోదు కీలకం

### రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లు రాంరెడ్డి

**వర్గల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** బిజెపి బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకమని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సభ్యత్వ నమోదు పరిశీలకులు ఎల్లు రాంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధికార ప్రతినిధి నందన్‌గౌడ్, సభ్యత్వ నమోదు కన్వీనర్ తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లు రాంరెడ్డి మాట్లాడుతూ జాతీయవాదాన్ని సిద్ధాంతంగా, దేశ రక్షణ లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న బిజెపిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 నుండి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బిజెపి శ్రేణులు సంఘటితంగా ముందుకు సాగుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు బిజెపిలో చక్కటి భవిష్యత్తు ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదులో వర్గల్ మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని చెప్పారు. ప్రధాని మోడి పిలుపు మేరకు పార్టీ బలోపేతం కోసం 8800002024 నెంబర్‌కు మిస్‌కాల్ ఇవ్వాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్‌గౌడ్, సభ్యత్వ నమోదు కన్వీనర్ దిండి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ మధుగౌడ్, నేతలు ప్రవీణ్, బబ్బూరి రవీందర్, కాయిత రాజు, నరేందర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, బద్రినాథ్‌గుప్త, వెంకటేష్‌గౌడ్, బొర్రా సంజీవ, యాదగిరి, పర్స సురేష్, నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, వేలూరి జగన్, శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

## అంతరిక్ష యానంపై విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతరిక్ష యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఇస్రో శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతరిక్ష యానం, చంద్రయాన్-3పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. నేషనల్ సైన్స్ డే సంబరాల్లో భాగంగా చంద్రయాన్-3పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్షంపై సాంకేతిక దృక్పథ్యం పెంపొందించుకోవడానికి ఇలాంటి అవగాహన సదస్సులు దోహదపడతాయన్నారు. అంతరిక్ష యానం ప్రయాణం, వివిధ లాంచ్ వెహికిల్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. బస్సులో ప్రత్యేకంగా చంద్రయాన్‌కు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను నిర్వహించగా ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. అందులో వివిధ రాకెట్లు, శాటిలైట్, చంద్రయాన్-3 మోడల్స్‌ను విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్‌రెడ్డి, నాయకులు భిక్షపతి, వెంకట్‌రెడ్డి, మల్లేశం, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ...

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దామరాంచ గ్రామానికి చెందిన కుమార స్వామి గౌడ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 37,500 చెక్కును శుక్రవారం అందజేశారు. అలాగే మండలంలోని అక్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త శేఖర్ అనారోగ్యానికి గురి కావడంతో ఇంటి వెళ్లి పరామర్శించారు.


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిఫల్ చైర్మన్, ఎంఈవో

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### మున్సిపల్ చైర్మన్ ఆశోక్‌గౌడ్, ఎంఈవో బుచ్యానాయక్

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మున్సిపల్ చైర్మన్ ఆశోక్‌గౌడ్, ఎంఈవో బుచ్యానాయక్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే అండర్ 14,17 బాల బాలికలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా హాజరైన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, ఎంఇవో బుచ్యానాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, శరీర ధృడత్వానిరి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ తారాసింగ్, నర్సాపూర్ మండల పిఆర్‌టియు టిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సామ్యానాయక్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్, మోయిజొద్దీన్, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వాన్ని పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న రాజేందర్

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** గ్రామాల్లో బిజెపి సభ్యత్వాన్ని పకడ్బందిగా నిర్వహించాలని ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాజామల్లారెడ్డి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు తెలియజేసి బిజెపి సభ్యత్వాన్ని చేయాలన్నారు. ఈసారీ అధికంగా సభ్యత్వాన్ని చేయాలని నాయకులకు కార్యకర్తలకు వారు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, బిజెపి మండల అధ్యక్షులునీలి నగేష్, ప్రదానకార్యదర్శి బోయిని రాజు, ఉపాద్యక్షులు సంజీవ్‌రెడ్డి, మండల కార్యదర్శి నవీన్, శ్రీకాంత్‌యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి, రాజేశ్, భూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు పంపిణీచేసిన రామరాజు

**వర్గల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం చాంద్‌ఖాన్‌మక్త గ్రామంలోని ప్రజలకు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు భద్రాచలం దేవస్థానం నుండి వచ్చిన ముత్యాల తలంబ్రాలను హనుమాన్ దేవాలయం వద్ద అందజేశారు. రామరాజు మాట్లాడుతూ భద్రాచల శ్రీరాముని కళ్యాణానికి చాంద్‌ఖాన్‌మక్త గ్రామస్తులు గోటితో వడ్లను వలిచి అందించారని, తిరిగి వారికి స్వామివారి కళ్యాణానికి ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలను అందజేసినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వెల్దుర్తి, ఆగస్టు30 ప్రభాతవార్త:** మండలంలోని కలాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పడిగె నర్సింలు మాతృమూర్తి మల్లమ్మ మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శవ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఫ్రైడే డ్రైడే

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో పారిశుధ్య పనులను చేపట్టారు. అలాగే పట్టణంలోని రోడ్లను, డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోనున్న అన్ని హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో హాస్టళ్ల ఫుడ్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని హాస్టళ్ల వెల్ఫేర్ ఆఫీసర్స్‌లు హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వసతులను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులుకలుగకుండా చూసుకోవాలన్నారు. అలాగే విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం ఉండాలన్నారు. ఏ హాస్టళ్లలో ఏ సమస్యలున్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసీ బాబ్యానాయక్, బిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ నాగరాజుగౌడ్, నాయకులు సత్యంగౌడ్, రింగుల ప్రసాద్, ఫైజాన్, నాగభూషణం, సైఫ్ అలీ, వేల్ఫేర్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిటియు మండల కమిటీ ఎన్నిక

**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** సెకండరీ గ్రేడ్ టీచర్ యూనియన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఎస్‌జిటియు మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో మండల నూతన అధ్యక్షునిగా అంకం వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, కోశాధికారిగా పృథ్వీ, ఉపాధ్యక్షులుగా వి.నరేందర్, ఎం.లక్ష్మి, బి.రాజేశ్వరి, కార్యదర్శులుగా మహమూద్‌అలీ, మురళి, జ్యోతిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షురాలిగా సంతోషికుమారి, జిల్లా కార్యదర్శులుగా ఎస్తేర్ రాణి, కిరణ్‌ను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమపై నమ్మకముంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఎస్‌జిటి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే దిశగా కృషిచేస్తామని, ఎస్‌జిటియు కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

## ఆధార్ అప్‌డేట్స్ సంబంధిత బ్యాంకులలో చేయించుకోవాలి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రుణమాఫీ పథకంలో అర్హులై ఉండి రుణమాఫీ కాని రైతులు తమ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింకు లేనట్లయితే రుణం పొందిన బ్యాంకులోనే ఆధార్ లింక్‌ను చేసుకోవాలని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబసభ్యుల నిర్ధారణ లేక రుణమాఫీ కాని రైతులను గుర్తించి వారి కుటుంబసభ్యుల నిర్ధారణ నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఆధార్ బ్యాంక్ అకౌంట్‌కు లింకు కానివారు, ఆధార్ కార్డులో పేరుకు అకౌంట్‌లో ఉన్న పేరుకు తేడా ఉన్న వారు సంబంధిత బ్యాంకుల మేనేజర్లను కలిసి సెప్టెంబర్ 7వ తేదీ లోపు సరిచేసుకోవాలని సూచించారు. మండలంలోని రుణమాఫీ కాని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఆటల పోటీలు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ రోజు స్కూల్ ఫేడరేషన్ గెమ్స్ కొనసాగాయి. వాలిబాల్, కబడ్డి, కోకో వంటి క్రీడలను నిర్వహించారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలకు చెందిన పీటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో రుణమాఫీ కాని రైతుల సర్వే

**నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రుణమాఫీ కాని రైతులకు సంబందించి కుటుంభ నిర్ధారణ చేయవల్సిఉన్న రైతుల వివరాలు కోసం గ్రామాల్లో సర్వేను నిర్వహిస్తుండగా నర్సాపూర్ పట్టణంలో కూడ రైతుల సర్వేను నిర్వహిస్తుననట్లు నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఎ సంధ్యరాణి తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో ఈ రైతుల కుటంభ నిర్ధారణ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఎ సంధ్యరాణి మాట్లాడుతూ రుణమాఫీకి సంబందించిన రైతుల కుటంబ వివరాల కోసం సర్వే కొనసాగుతుందని అన్నారు. ఈమేరకు ఈ రోజు నర్సాపూర్‌పట్టణంలో సర్వేను నిర్వహించి రైతుల కుటుంభ నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో ఇంటింటికి తిరిగి కూడ సర్వేను చేస్తున్నామని ఆయె తెలిపారు. ఈ మేరకు రైతులు అందుబాటులో ఉండి వ్యవసాయ అధికారులకు వివరాలు అందించి నమోదు చేసుకోవడంలో తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఎ సంధ్యరాణితో పాటు మండల వ్యవసాయ అధికారి ఏవో దీపిక తో, వ్యవసాయ విస్తీర్ణఅధికారులు చంద్రవేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొంతులో కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నం

**గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):** గొంతులో కత్తి పొడుచుకొని ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. కుకునూర్‌పల్లి ఏఎస్ఐ రాములు కథనం ప్రకారం... ఎరుకుల రాజయ్యగౌడ్(60)కు ఇద్దరు భార్యలు కాగా పెద్ద భార్య తుర్కపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో ఉంటుండగా చిన్న భార్య మాదాపూర్ గ్రామంలో ఉంటుంది. ఈనెల 28వ తేదీన చిన్న భార్య కుమారుని వివాహం జరుగగా శుక్రవారం పదారు పండుగ జరుగనుండగా రాజయ్యగౌడ్ మల్లాపూర్‌కు వెళ్లి వస్తానని చెప్పి ఇంటినుండి బయల్దేరాడు. గజ్వేల్ మండలం కొడకండ్ల శివారులోకి వచ్చిన రాజయ్యగౌడ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో గొంతులో పొడుచుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధను తట్టుకోలేక 100కు ఫోన్‌చేసి పోలీసులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న ఏఎస్ఐ రాములు సిబ్బందితో కలిసి రాజయ్యగౌడ్‌ను గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గజ్వేల్ మున్సిఫ్ కోర్టు జడ్జి ఆసుపత్రికి చేరుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రాజయ్యగౌడ్ నుండి వాంగ్మూలం సేకరించారు. రాజయ్యగౌడ్ ఆత్మహత్యాయత్నానికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలియకపోవడంతో ఈ మేరకు కుకునూర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ



విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన లారీ

**బెజ్జంకి, ఆగస్టు 30,ప్రభాతవార్త :** హైదారాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని గాగిల్లాపూర్ రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. హైదారాబాద్ నుంచి కరీంనగర్ ప్రయాణిస్తున్న లారీ గాగిల్లాపూర్ క్రాస్ రోడ్డు వద్దకు రాగానే డ్రైవర్ నిద్రలోకి జారుకోగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టి కొద్ది దూరం డివైడర్ మధ్యలో కరీంనగర్ వైపు ప్రయాణించి డివైడర్ దాటి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. లారీ వేగానికి విద్యుత్ స్తంభం మధ్యలోకి విరిగి లారీ పై అగింది. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని లారీ ప్రయాణిస్తున్నప్పుడు ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఒక వేళ వాహనాలు వచ్చి ఉంటే భారీ ఎత్తున్న ప్రమాదం జరిగేదని స్థానికులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు సీజ్

**కోహెడ, ఆగస్టు 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజపల్లి గ్రామంలో వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా గికురు శంకర్, గర్రెపల్లి శ్రావణ్ బొలేరో వాహనంలో ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బస్వాపూర్ గ్రామంలో చామంతుల తిరుపతి ట్రాక్టర్‌లో మోయాతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

# గుంతలమయం మండల ప్రధాన రహదారి

### ఇబ్బందుల్లో ప్రయాణీకులు.. పట్టించుకోని అధికారులు


ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత

**బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ నుంచి మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారిపై ఎర్పడిన గుంతలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారాయి. కరీంనగర్, సిద్దిపేట, హైదారాబాద్ వంటి పట్టణాలకు వెళ్లేందుకు ఈ మార్గం నుంచి రాజీవ్ రాహదారి అనుసంధానంగా ఉండడమే కాకుండా మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ఇదే ప్రధాన మార్గం కావడంతో ప్రయాణీకులు రాత్రి, పగలు తేడా లేకుండా ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. ముత్తన్నపేట గ్రామ శివారులోగల కాటన్‌మిల్‌కు అతి సమీపంలో ఎర్పడిన గుంత కారణంగా గత కొద్ది నెలల క్రిందట కూలీలను తరలిస్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పడంతో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు గాయాల పాలై ప్రాణాలతో భయటపడ్డారు. అలాగే ఇదే మార్గంలో గుందలను తప్పించబోయి ఎదురుగా వస్తన్న వాహనాన్ని ఢీ కోట్టి అసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. రోడ్డుపై ఎర్పడిన గుంతల కారణంగా ప్రతిసారి ఇలాంటి సంఘటనలు జరుగుతున్న గుంతలును తాత్కాలికంగా మట్టితో పూడ్చడంతో వర్షాలకు ఆ మట్టి కొట్టుకుపోయి గుంతలు యథావిధిగా దర్శనమిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండల ప్రధాన రహదారిపై బెజ్జంకి క్రాసింగ్ నుంచి మండల కేంద్రం వరకు ప్రధానంగా 5 గుంతలు ఎర్పడి భారీ వాహనాలు వెళ్లే క్రమంలో రోడ్డు మరింత ధ్వంసమై రోజు రోజు ప్రయాణికుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి గుంతలను శాశ్వతంగా మరమ్మత్తులు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



మనూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదుపై సమావేశమైన బిజెపి నాయకులు

## ప్రతి బూత్‌లో 200 పైగా సభ్యత్వాలు చేయాలి

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి బూత్‌లో 2 వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కర్ణం ఈశ్వరప్ప అన్నారు. శుక్రవారం మనూర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు, నారాయణఖేడ్ రామ్‌మందిర్ మాజీ డైరెక్టర్ రాజుగిరి శ్రీనివాస్ పాల్గొనగా పార్టీ మండల అధ్యక్షులు కర్ణం ఈశ్వరప్ప అధ్యక్షతన నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం చేపట్టే సభ్యత్వాలు ఉపయోగపడతాయన్నారు. సభ్యత్వాల నమోదుకు ప్రతి కార్యకర్త తనవంతుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు, బిజెపి నాయకులు చిత్రి నగేష్, బొడ్డు రాజు, సంతోష్, నర్సింలు, పులుకుర్తి కృష్ణ, గోపాల్, డోవూర్ జైపాల్, బీరపప, రాజుగారు బిల్లాపురం, బీరప్ప రాంరెడ్డి, పండరి, మచందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన రాథోడ్ రాజు నాయక్


బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న రాథోడ్ రాజు నాయక్

**మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు రాథోడ్ రాజునాయక్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ సభ్యులు, మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపిటిసి సభ్యులు రవీందర్, రాజు అంత్వార్, రాథోడ్ రాజు నాయక్, సాయిలు సత్యగామ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడలు


క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రశాంతంగా ముగిసాయి. పోటీల్లో మిర్జాపూర్(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అండర్ 14(బాలికలు) విభాగం కబడ్డీ పోటీ మొదటిస్థానం, ఖోఖోలో ద్వితీయస్థానాలను, బాలుర అండర్ 14 విభాగంలో వాలీబాల్, కబడ్డీ పోటీల్లో మొదటి స్థానాలను, ఖోఖోలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అండర్ 17 విభాగంలో బాలికలు కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానం, బాలురు వాలీబాల్ పోటీలో మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజ్‌కుమార్ తెలిపారు.

## చెట్టు కొమ్మల తొలగింపు

**సిర్గాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతర్గాం నుంచి కామారెడ్డి జిల్లా మార్దండ గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యానికి రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లకొమ్మలను శుక్రవారం తొలగించారు. అంతర్గాం నుంచి మార్దండకు బస్సు సౌకర్యం గురించి రోడ్డు సక్రమంగా ఉండాలని, చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండకుండా చూసుకోవాలని నారాయణఖేడ్ డిపో అధికారులు సూచించడంతో ప్రజలు శుక్రవారం కలిసికట్టుగా చట్ల కొమ్మలను తొలగించి రోడ్డుపై గుంతలను జేసీబీ సహాయంతో పూడ్చి బాగుచేసుకున్నారు. గ్రామానికి శనివారం నుంచి బస్సు వస్తుందని మార్దండ గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### కొనసాగుతున్న రుణమాఫీ కాని రైతు కుటుంబాల నిర్ధారణ

**ఝరాసంగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొట్టిపల్లి, బర్దీపూర్, చిలేపల్లి గ్రామాలలో రుణమాఫీ కాని రైతులు కుటుంబాల సభ్యులు నిర్ధారణ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు శుక్రవారం నిర్వహించారు. 2 లక్షల లోపు పంట రుణాలు ఉండి రేషన్ కార్డులు లేక రుణమాఫీ కాని రైతులను మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ నేతృత్వంలో మండలంలో సర్వే నిర్వహిస్తున్నారు. రైతుల నుంచి పూర్తి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రుణమాఫీ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు వెంకటేష్ తెలిపారు. మండలంలో 531 మంది రైతుల కుటుంబాల వివరాలను నిర్ధారణ చేయాల్సి ఉందని, రైతులు అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వినోద్, సుకుమార్, రైతులు మల్‌రెడ్డి, ఫరూఖ్ పటేల్ తదితరులు ఉన్నారు.

### మిర్జాపూర్(ఎన్)లో పౌరహక్కుల దినోత్సవం


మాట్లాడుతున్న తహసీల్దార్ భూపాల్

**న్యాల్‌కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవంను నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవం గురించి తహసీల్దార్ భూఆల్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డిలు గ్రామస్థులకు వివరించారు.

### వర్షాలు కురవాలంటూ శివలింగానికి జలాభిషేకం

**కొల్చారం, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాయంలోఉన్న శివలింగానికి వర్షాలు సమృద్ధిగా కురవాలని శుక్రవారం గ్రామ పెద్దలు, యువకులు జలాభిషేకం నిర్వహించారు. మంజీరా నది నుండి జలాలు తీసుకొచ్చి జలాభిషేకం నిర్వహించారు. లింగం మునిగేంత వరకు నీళ్ల పోశారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులచే భజన కార్యక్రమాలు చేశారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించారు.


శివలింగానికి జలాభిషేకం కోసం జలాలలను తీసుకెళ్తున్న భక్తులు

# రాజ్యాంగ మౌలిక సూత్రాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగిస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలన్నింటిని నిర్వీర్యం చేస్తోందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం డిహెచ్‌పిఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆనందం అధ్యక్షతన అంబేద్కర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో చక్రవర్తి పాలన సాగించేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో రాచరిక వ్యవస్థకు చిహ్నం అయిన రాజదండం (సింగోల్) ప్రతిష్టాపన చేయడమే ఇందుకు నిదర్శమన్నారు. రాజదండం తొలగించి రాజ్యాంగం ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. దశాబ్దకాలంగా కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ప్రసాదించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తూ ప్రజల హక్కులను, స్వేచ్ఛను కాలరాచి చక్రవర్తి తరహా పాలన తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తోందన్నారు. సంఘ్ పరివార్ సిద్దాంతమైన మనుధర్మ శాస్త్రాన్ని జన బహుళ్యంలోకి విస్తృతంగా వ్యాప్తిచేసి సమాన హక్కులను సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి మధ్యయుగాల నాటి మనుధర్మ రాజ్యాంగాన్ని అమలు చేయాలన్న కుట్రలో భాగంగానే పార్లమెంట్‌లో ప్రతిష్టించిన రాజదండమే నిదర్శనమన్నారు. దేశ ప్రజలను బానిసత్వంలోకి నెట్టి రాజ్యాధికార్ని చలాయించడానికి పెట్టుబడిదారులు, ఫ్యూడల్ శక్తులు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఆదాని, అంబాని సంపత పెరగడమే అభివృద్ధి అని గుడులు గోపురాలు కట్టడమే అభ్యదయమని ప్రజల మెదడులో విషబీజాలు నాటుతున్న మోది ప్రభుత్వ అరాచకాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఆసన్నమయిందన్నారు. సమావేశంలో ఆనంద్, గణపతి, అశోక్, రాము చిరంజీవి, ప్రశాంత్, సామాజిక కార్యకర్త కోఠారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే

**నిజాంపేట (ఖేడ్), ఆగస్టు 30 ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేటలో మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిదవ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వంతోపాటు జ్ఞాపకశక్తిని క్రీడాస్ఫూర్తిని పెంపొదిస్తాయని అన్నారు. మండల స్థాయిలో జరిగే ఈఎస్‌జీఎఫ్ క్రీడలలో జడ్పీహెచ్ఎస్ నిజాంపేట, జడ్పీహెచ్ఎస్ఎస్ నాగదర్, బాచేపల్లి, మహాత్మజ్యోతిరావుపూలే పాఠ శాలలకు చెందిన దాదాపు 100 మంది క్రీడకారులు రెండు విభాగల్లో అండర్ 14,17 కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో ఆటలు రెండు రోజుల పాటు నిర్వహించబడతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, సాయిరెడ్డి, జగధీశ్వర్‌చారి, రమేష్‌చౌహన్, ఎస్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, గెస్ట్ ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి రాములు, ఉపాధ్యాయులు ప్రవీన్,దేవిసింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, విజయకుమార్, భారతి, విజయలక్ష్మి, హరిలక్ష్మన్, సురేఖ మారుతి పాల్గొన్నారు.

### కొనసాగుతున్న రైతుల కుటంబాల నిర్ధారణ

**చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేటలో కొనసాగుతున్న రుణమాఫీ కాని రైతుల కుటుంబాల నిర్ధారణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పరిశీలించారు. రేషన్‌కార్డులు లేఇ కుటుంబాల ఆదార్‌కార్డులను యాప్‌లో నమోదు చేయడాన్ని శివప్రసాద్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2 లక్షల లోపు రుణబకాయి ఉన్న రైతులు మాఫీజరుగనున్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జోగిపేట ఏడిఏ రమాదేవి, ఏఓ ప్రవీణ, ఏఈఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు పాత ఎంఐజి, న్యూ ఎంఐజి, అన్నమయ్య ఎంక్లేవ్, ఇందిరానగర్, తెల్లాపూర్ అంబేద్కర్‌కాలనీ, జెపికాలనీ,, కొమరం భీమ్‌కాలనీ, హుడా కాలనీ, మ్యాక్స్ సొసైటీ, మై ఫెయిర్ రోడ్, బోన్ సాయి, ఆదత్య, వాసుదేవ్ విల్లాస్‌లతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

### సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ శ్రీకారం

**రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 12వ బ్లాక్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవల కాలనీలో నిర్వహించిన బస్తీ దర్శన్‌లో కాలనీ వాసులు రోడ్డు గురించి వనతి చేయగా రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలను మంజూరు చేయించి రోడ్డు నిర్మాణానికి కాలనీ వాసులతో కలిసి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈప్రభు, మావీన్ గౌడ్, ధర్మపురి శ్రీను, సతీష్ గౌడ్, పీటర్, ఐలాపూర్ ఐలేష్, కావాలి శ్రీరాములు, ఊరేళ్ల వెంకటయ్య, ఊరేళ్ల నందు, అశ్విని, విజయలక్ష్మి, సిఎం మల్లేష్, హబీబ్, రఫీ, విజయ తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాస్ నగర్ కాలనీలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న పుష్పనగేష్


నాగల్‌గిద్దలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల దృశ్యం

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**నాగల్‌గిద్ద, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. అండర్ 14,17 విభాగంలో బాల,బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యను అందుకుంటున్న విద్యార్థులు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందని నారాయణజాదవ్ సూచించారు. క్రీడలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. ప్రతి పాఠశాలలో పీఈటి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాములు, ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్, నాగల్‌గిద్ద, కారాముంగి, కరస్‌గుత్తి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్, రవికుమార్, హరామన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, గంగారెడ్డ, సంజీవ్‌పాటిల్, శ్రీకాంత్‌స్వామి, సంగమేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషిచేయాలి

**-బిజెపి జిల్లా సభ్యత్వ ఇన్‌చార్జి రాగి రాములు**


మాట్లాడుతున్న రాగి రాములు

**పాపన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ పటిష్టత కొరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పటిష్టంగా పనిచేయాలని బిజెపి జిల్లా సభ్యత్వ ఇంచార్జి రాగి రాములు అన్నారు. శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు బికొండ రాములు ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా సభ్యత్వ ఇంచార్జి రాగి రాములు మాట్లాడుతూ 10 కోట్ల పైచిలుకు కార్యకర్తలచే నిర్మాణమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని గుర్తు చేశారు. ప్రతి బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు సమాయాత్తం చేస్తూ 2వందలకు తగ్గకుండా సభ్యత్వాలను నమోదు అయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సభ్యత్వ నమోదు ఇంచార్జి నారాయణ, యువమోర్చా నాయకులు నరేష్, మండల నాయకులు శంకర్, కిష్టయ్య, భాగేష్, మైనార్టీ నాయకులు గౌస్‌పాషా, ప్రకాష్ నాయక్, చంద్రన్న, మండల ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, దుర్గయ్య, శేఖర్, లక్ష్మణ్, యువ మోర్చా నాయకులు జగదీష్, గురు చరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కలంపేటలో భవాని మాత ఆలయ 7వ వార్షికోత్సవం

**-ఆలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూజలు**

**కంది, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కవలంపేటలో శుక్రవారం శ్రీదుర్గా భవాని అమ్మవారి ఆలయ 7 వార్షికోత్సవ ఉత్సవాలు భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవ ఉత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరు కాగా ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు, నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, రవీందర్, మల్లేష్, రాజేందర్ రెడ్డి, కుమ్మరి రాజు, పి రాజు, ఆంజనేయులు, వీరప్రసాద్ పాల్గొన్నారు.


దుర్గాభవాని మాత ఆలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృశ్యం

# పటేల్‌గూడ బిహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీకి బస్ సర్వీస్ ప్రారంభం


బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పటేల్‌గూడ బీహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీ నుండి మెహిదీపట్నం వరకు 260 ఎం/పి రెండు నూతన బస్సు సర్వీసులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ప్రారంభించారు. పటేల్‌గూడ బీహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీ-మెహిదీపట్నంకు ఏర్పాటుచేసిన రెండు బస్సుల్లో ప్రయాణించి తొలి టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు పటేల్‌గూడ బీహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీ నుండి బయలుదేరి బీరంగూడ, లింగంపల్లి, ఆల్విన్ క్రాస్‌రోడ్స్, కొండాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం మెట్రో స్టేషన్, టౌలిచౌక్ మీదుగా మెహిదీపట్నం వెళ్తుందని, నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల వల్ల కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని, దీనికి సహకరించిన టీజీఎస్ఆర్టీసీ అధికారులు ఈడీ వెంకటేశ్వర్లు, చలపతి, మియాపూర్ డిపో- మేనేజర్ వెంకటేశ్వర్‌లకు ధన్యవాదాలు తెలుపుతూ ఆర్టీసీ సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన బీహెచ్‌ఈఎల్ మెట్రో కాలనీ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నితీష శ్రీకాంత్, మాజీ ఉప సర్పంచి పసుల జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, భ్రమరాంబిక స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ మన్నె, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

**-ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌కు దళిత మాజీ ప్రజాప్రతినిధులు**

**మనూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు నియోజకవర్గం దళిత మాజీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు సాయిలు, రవీందర్ రాజు, రాజునాయక్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వార ఉపాధి కొరకు పథకాల ద్వార రుణాలను అందించాలని ఇంటర్, డిగ్రీ, పీజి చదువుకున్న యువకులు నిరుద్యోగు లుగా ఉన్నారని, వారికి ఉపాధి కల్పించేందుకు సిఎంతో చర్చించాలని వినతి చేశారు.

### సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన జ్యోతి, కమలమ్మ, మార్షల్ సుశీలమ్మలు అనారోగ్యానికి గురవడంతో మెరుగైన కార్పోరేట్ వైద్య చికిత్స కొరకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శుక్రవారం బాధిత కుటుంబాలకు 1లక్ష 35 వేల 5వందల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు అందుకు సహకరించిన హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు మంగల మహేష్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ

**జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రుణమాఫీ కాని రైతుల కుటుంబాల నిర్ధారణ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లో రెండు రోజులుగా కొనసాగుతోంది. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల వ్యవసాయాధికారుల నేతృత్వంతో ఏఈఓలు కుటుంబాల నిర్ధారణ కార్యక్రమాలను సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫొటోలను అంతర్జాలంలో పొందుపరుస్తున్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో నిర్వహిస్తున్న నిర్ధారణ కార్యక్రమాన్ని ఏడిఏ బిక్షపతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ జహీరాబాద్ మండలంలో 1915 మంది లబ్దిదారుల్లో 175 కుటుంబాల నిర్ధారణ పూర్తిచేశారన్నారు. న్యాల్‌కల్ మండలంలో 1741 లబ్దిదారులుగాను 255 కుటుంబాలు, ఝరాసంగం మండలంలో 531 లబ్దిదారులకుగాను 63 కుటుంబాలను, కోహీర్ మండలంలో 818 లబ్దిదారులకుగాను 31 కుటుంబాలను, మొగుడంపల్లి మండలంలో 599 లబ్దిదారులకుగాను 50 కుటుంబాల నిర్ధారణ పూర్తి చేశారన్నారు. జహీరాబాద్ డివిజన్‌లో 5604 లబ్దిదారులకు గాను 573 కుటుంబాల నిర్ధారణ పూర్తి అయినట్లు, అందరి కుటుంబాలను నిర్ధారణ చేస్తామని, రైతులు అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు లావణ్య, ఏఈఓ ప్రదీప్ కుమార్, వీరేందర్, మనోహర్, రాజు, శ్రీనివాస్, అయేషా, ఖనిజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు చేయూత

**ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేసిన డాక్టర్ మోహన్‌నాయక్**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలకు పలువురు చేయూతనందిస్తున్నారు. రామాయంపేట మండలం దంతేపల్లి జేమ్లా తాండాకు చెందిన ఇద్దరు పిల్లలు తల్లి, తండ్రిని కోల్పోయి అనాధలుగా మారడంతో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన దాతలు పిల్లలను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇటీవల కాట్రియాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్‌గుప్త రూ. 5100 ఆర్థిక సహాయాన్ని అందజేయగా తాజాగా శుక్రవారం నిజాంపేట మండలానికి చెందిన డాక్టర్ మోహన్‌నాయక్ రూ. 10 వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేశారు. అంతేకాకుండా పిల్లలకు మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ మోహన్‌నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రామచంద్రనాయక్, రమేష్ నాయక్, ప్రకాష్ నాయక్, ధనరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు ఎల్‌ఓసి పత్రాలు అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన తిరుపల్లి మల్లారెడ్డికి రోడ్డు ప్రమాదం జరిగినందున, వైద్యంకోసం రెండు లక్షల యాభైవేల రూపాయల ఎల్‌వోసీ మంజూరు కాగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కమ్మరి రమేష్ బాధిత కుటుంబసభ్యులకు ఎల్‌వోసీ మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చేయించుకున్న మల్లారెడ్డి వైద్యం కోసం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో 2లక్షల 50వేల రూపాయల ఎల్‌వోసీ మంజూరైనట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం మెదక్ జిల్లా నూతన కమిటీ



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఏఐటీయూసీకి అనుబంధ సంఘమైె మెదక్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ తెలిపారు. మూడు సంవత్సరాల వరకు కొనసాగనున్న ఈ కమిటీ నూతన అధ్యక్షులుగా కొండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా అయ్యవారు లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా ఎర్ర దాస్,, కె. గీతా, వడ్ల కుమార్‌చారి, సింగని హన్మంతు, వంజరి స్వామి, నీల శ్రీనివాస్, కుమ్మరి బస్వరాజ్, సహాయ కార్యదర్శులుగా సి. హెచ్. బిక్షపతి, కె. బేతయ్య, పానుగటి కృష్ణ, కొమ్మాట స్వామి, నాలం బాలాగౌడ్, కోశాధికారిగా కె. పార్వతిలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కాగా ఈ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మారోగోని ప్రవీణ్ గౌడ్, మెదక్ జిల్లా ఇంచార్జి కె. ఏసురత్నం, ఏఐటీయూసీ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి కేషవులు, ప్రధాన కార్యదర్శి పానుగంటి నందం, సిపిఐ పార్టీ మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

### గ్రామాల్లో విచ్చల విడిగా తిరుగుతున్న శునకాలు

**భయాందోళనలో ప్రజలు.. పట్టించుకోని అధికారులు**

**కంగ్టి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఎక్కడకు వెళ్లలన్నా శునరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రమైన కంగ్టితో పాటు ఆయా గ్రామాల్లో శునకల భయంతో చిన్న పిల్లలు, వృద్ధులు, శునకలతో భయాందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆయా చౌరస్తాల వద్ద రాజారాం తండా, నాగూర్‌చౌరస్తా, చాప్టా, తడ్కల్, కంగ్టి చౌరస్తాల వద్ద కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల చోదకులపై పరిగెత్తుకుంటు వస్తున్నాయి. ఆయా గ్రామాల్లో తండాల్లో జనాలకు కంటిమీద కునుకు లేకుండా ఇంట్లో, చొరబడుతున్నాయని విధులగుండా తిరుగుతూ జనాలకు భయాన్ని కలిగిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఇంత ప్రమదం జరిగిన శునకల గురించి ఏ అధికారులు శ్రద్ద చూపడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. శునకాలకు దూరంగా ఉంచి పిల్లల జీవితానికి రక్షణ కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. విధి కుక్కలకు అవసరమగు టీకాలతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించాలని కోరారు.


గ్రామాల్లో తిరుగుతున్న శునకలు